MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్య సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 2 -05-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

- రాజకీయం చెయ్యమంటూనే చక్రం తిప్పిన లీడర్లు..!
- అర్హులకు అందని ద్రాక్షగా మారిన ప్రభుత్వ పథకాలు..
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి మాట లెక్క చెయ్యని నాయకులు.. అధికారులు..!?
- అధికారులను ఇబ్బంది పెట్టి ఎంపిక చేసినట్లు ప్రచారం..!?
- గోప్యంగా మారిన సాంక్షన్ జాబితా.. స్థానిక ఎన్నికల్లో గబ్బు లేవనున్న దుస్థితి..!?





# ఇబ్బందిగా మారిన ఇందిరమ్మ ఇండ్లు

# తోడేళ్లకు తోడైన మంజూరు జాబితా!?

ఇందిరమ్మ ఇండ్ల జాబితా నేడు మర్రిగూడ మండలంలో ఇబ్బందిగా మారింది.. రాజకీయం చెయ్యమని చెబుతూనే, మాట తప్పిన లీడర్లపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు.. అర్హులను గుర్తుంచి ఇండ్లు ఇవ్వాలని ఒక పక్క ప్రభుత్వం, మరో పక్క మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అటు అధికారులను, ఇటు నాయకులకు సూచిస్తున్నప్పటికి, ఇవేమి పట్టించుకోని అధికార పార్టీ నాయకులు, నేనే రాజు నేనే మంత్రిగా వ్యవహారిస్తూ ఇందిరమ్మ ఇండ్ల జాబితాను తారుమారు చేశారని అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి..!?




మిగతా 2లో

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** ఇండ్లు ఉన్న వారికి, కాంగ్రెస్ కార్యకర్తలకు ఎక్కువ సంఖ్యలో ఇండ్ల మంజూరు అయ్యాయని, ఇదేమి చోద్యమంటూ అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు..!? ఇద్దరి అనాథ చిన్నారులకు చేయూత ఇవ్వాల్సిన అధికారులు, వారి ఇందిరమ్మ ఇండ్ల ధరఖాస్తును లెక్కలోకి తీసుకోలేని పరిస్థితి.. ప్రజా పాలన అంటూనే భజనపరులకు దండిగా భరోసా కల్పించారన్న విమర్శలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నాయి..!? సాంక్షన్ అయిన జాబితాను

## అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చెయ్యాలి



అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చెయ్యాలని, మర్రిగూడ బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు రాజేందర్ నాయక్ అన్నారు.. ఇందిరమ్మ ఇండ్ల జాబితాను అధికారులు గోప్యంగా ఉంచడంపై అనేక అనుమానాలకు దారి తీస్తుందన్నారు.. అర్హులకే కాకుండా అనర్హులకు కూడా ఇండ్లు మంజూరు అయినట్లు సమాచారం ఉందని, అధికారులు వెంటనే సమగ్ర విచారణ చేసి నిజమైన అర్హత కలిగిన వారికే ఇండ్లు మంజూరు చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు.. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ప్రజల తరుపున ఉద్యమిస్తామని హెచ్చరించారు.. వెంటనే జాబితాను అధికారికంగా విడుదల చెయ్యాలని, ఆ జాబితాపై ప్రజా అభిప్రాయం తీసుకోవాలని సూచించారు..

బీజేపీ మండల అధ్యక్షులు రాజేందర్ నాయక్..

**పూర్తి సమాచారంతో గ్రామాల వారీగా మరో క్రైమ్ మిర్రర్ సంచిక ద్వారా మీ ముందుకు..**

# ఇబ్బందిగా మారిన ఇందిరమ్మ ఇండ్లు.. తోడేళ్లకు తోడైన మంజూరు జాబితా..!?

అధికారులు సైతం బయట పెట్టకుండా, గోప్యంగా ఉంచడంపై ఆంతర్యమేంటనేది అంతు చిక్కడం లేదు.. బలిసిన వారినే మరింత బలిపిస్తున్నారని గ్రామాల నందు చర్చ జోరుగా సాగుతుంది..!? గ్రామాలలోని సోషల్ మీడియా గ్రూప్ లలో ప్రభుత్వంపై యువత మండిపడుతున్నారు.. పేదలకు చేయూతను అందించాల్సిన ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు నాయకుల చెప్పుచేతల్లో మసులుకుంటున్నారన్న వార్తలు దుమారం లేపుతుంది.. ఇండ్లు అవసరం ఉన్న వారిని వదిలేసి, జండా ఊపిన వారికే అర్హత అనే విధంగా నాయకులు ప్రవర్తిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలకు పునాదిగా నిలిచింది.. గత ప్రభుత్వంలో గూడు లేని వారి జీవితం, ఈ సారైనా మారుతుందనుకున్న వారి ఆశ అడిఆశలుగానే మిగిలిపోయాయి.. ఈ ఇండ్ల జాబితా స్థానిక ఎన్నికల్లో కీరోల్ గా మారనుంది.. నాయకులు ఓటర్ల ఇంటి ముందుకెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి లేకుండా చేస్తుందని అనుభవజ్ఞులు అనుకొస్తున్నారు.. అధికారులను సైతం ఇబ్బందులకు గురి చేసి జాబితా తయారు చేసినట్లు గట్టి ప్రచారం నడుస్తుంది..!? కొంతమంది కాంగ్రెస్ నాయకుల వద్ద ఇండ్ల మంజూరు జాబితా ఉండటం, ఈ జాబితాను ప్రజలు అడిగితే అధికారులు గోప్యంగా ఉంచడంపై అనేక అనుమానాలకు దారి తీస్తుంది.. పేదలకు వరంగా మారనున్న ఈ పథకాన్ని, సొంత ప్రయోజనాలకు మలుచుకోవడంపై గ్రామ స్థాయిలో ఆగ్రహ ఆవేశాలకు దారి తీస్తుందనే చెప్పుకోవాలి... జాబితా బహిర్గతానికి వారి తోడ్పాటు, అర్హులకు న్యాయం జరిగే అవకాశం ఉందని అంటున్నారు..! సోషల్ మీడియాలో లబ్ధిదారుల పేర్లపై, ఇందిరమ్మ కమిటీలపై గ్రామ స్థాయిలో నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.. గుడినే కాదు గుడిలో లింగాన్నే మింగేసే వారిపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు.. ఇకనైనా అధికారులు, నాయకులు అర్హులకు న్యాయం చేసే దిశగా అడుగులు వెయ్యాలని, ప్రభుత్వ నిర్ణయాలకు, కోమటిరెడ్డి మాటకు గండి కొట్టవద్దంటున్నారు ప్రజలు.. ఈ నిర్లక్ష్యంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించి, నిజా నిజాలు తెలుసుకొని అర్హులకు న్యాయం చెయ్యాలని ప్రజలు కోరుతున్నారు.. ప్రజా శ్రేయస్సు కోరే కోమటిరెడ్డికి ఈ నాయకుల నిర్లక్ష్యం ఇబ్బంది తెచ్చేలా ఉందని ప్రజలు భావిస్తున్నారు..

# ఏఐటీయూసీ, సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



**కుత్బుల్లాపూర్ (క్రైమ్ మిర్రర్):** 139 వ మేడే సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ లెనిన్ నగర్ లో, శ్రీనివాస్ నగర్ బస్ స్టాప్ లో, 126 డివిజన్ శ్రీనివాస్ నగర్ లో, మక్దుం నగర్ లో, అంజయ్య నగర్ లో, బీరప్ప నగర్,జగదిరిగుట్ట చివరి బస్ స్టాప్ వద్ద, జగద్గిరిగుట్ట డంపింగ్ యార్డ్ వద్ద, రంగారెడ్డి నగర్ డివిజన్లోని గుబురుగుట్ట, ఆల్ బెస్టాఫ్ కమాన్,రంగారెడ్డి నగర్ బస్ స్టాప్ వద్ద, గిరి నగర్,గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయం, ఐడిపిఎల్ ఆటో యూనియన్, మున్సిపల్ కార్యాలయం, ఉషోదయ టవర్స్, షాపూర్ నగర్, హమాలీ అడ్డా, గండి మైసమ్మ చౌరస్తా, దుండిగల్ గ్రామంలో, ఆర్టీసీ డిపో తదితర ప్రాంతంలో నేడు ఏఐటియుసి, సిపిఐ జండాలను ఎగురవేయడం జరిగింది. షాపూర్ నగర్ హమాలి అడ్డ వద్ద ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ ఏఐటియుసి జెండాను ఎగురవేయడం జరిగింది. అనంతరం షాపూర్ నగర్ పొట్లూరి నాగేశ్వరరావు భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ రావు అధ్యక్షత వహించగా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు స్వామి స్వాగత ఉపన్యాసం చేయగా ముఖ్య అతిథిగా ప్రముఖ శాస్త్రవేత్త సోమ సుందర్ గారు హాజరై ప్రసంగించడం జరిగింది. 139 సంవత్సరాల క్రితం పని గంటల కోసం కార్మికులు పోరాటం చేస్తే అది తర్వాత కార్మికులలో స్ఫూర్తిని నింపి కార్మిక హక్కులను సాధించుకోవడం జరిగిందని నాడు కార్మికులు సాధించుకున్న హక్కులను నేటి పాలకులు కాలరాస్తున్నారని వాటిని ప్రజలు అడగకుండా చేయడానికి అన్ని అంశాలను మతము, దేవుడు అనే పేరుతో ముడిపెట్టి ప్రజలలో కార్మిక చైతన్యాన్ని తొలగించి మత చైతన్యాన్ని తీసుకువచ్చి వారిని వారి హక్కుల నుంచి దూరం చేస్తున్నారని విమర్శించారు, ఇన్ఫోసిస్ అధినేత నారాయణమూర్తి కార్మికులను వాళ్ల వాళ్ల భార్యల దగ్గర కూర్చోవడం కంటే పని చేయడమే మేలు అని మాట్లాడడం దానిని బూర్జువవర్గ ప్రతినిధులైన బిజెపి కాంగ్రెస్, టిఆర్ఎస్ లాంటి పార్టీలు వారికి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడ లేదని వారి మాటలకు వ్యతిరేకంగా మాట్లాడింది కేవలం కమ్యూనిస్టులేనని కమ్యూనిస్టుల అసలు లక్ష్యం కూడా కార్మిక రాజ్యం ఏర్పాటు చేయడమేనని కావున కార్మికులందరూ చైతన్యవంతమై కార్మిక పార్టీలను ప్రోత్సహించాలని కోరడం జరిగింది. ఈ సమావేశం మరో అతిథులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యేసు రత్నం మాట్లాడుతూ కార్మికుల పని గంటల దినాలు, కనీస వేతనాలు,యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు, ఈ ఎస్ ఐ, పిఎఫ్ లాంటి సంక్షేమ పథకాలను నేడు కార్మికులు అందుకుంటున్నారంటే అది ఏఐటీయూసీ చేసిన పోరాటాల ఫలితమేనని ఉన్న హక్కులను కాపాడుకోలేని పరిస్థితి నేడు ఏర్పడ్డదని దానికి ముఖ్య కారణం మతం కులం ప్రాంతం అనే పేరుతో బూర్జువ పార్టీలైన బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ లు కార్మిక వర్గాన్ని విడగొట్టడం వల్లనేనని,ఇప్పటికైనా కార్మికులు నిజం తెలుసుకొని ఐక్యమైతే ఉన్న కార్మికుల హక్కులను కాపాడుకొని మరిన్ని సంక్షేమ ఫలాలను పొందవచ్చని కాబట్టి ఏఐటీయూసీ మరియు సిపిఐ చేసే కార్మిక పోరాటాలలో అన్ని వర్గాల వారిని భాగస్వామ్యం చేయాలని అసెంబ్లీలో ఉన్నటువంటి 117 మంది ఎమ్మెల్యేలలో ఒకే ఒక్కడు అయినటువంటి కూనంనేని సాంబశివరావు సిపిఐ ఎమ్మెల్యేగా ఉండి ప్రతి సమావేశంలో కార్మికుల హక్కుల గురించి మాట్లాడుతున్నాడని ఇతర పార్టీల ఏ శాసనసభ్యుడైనా మాట్లాడుతున్నాడో లేదో గమనించాలని దాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి రానున్న రోజుల్లో సిపిఐ సభ్యులను శాసనసభ్యులుగా ఎన్నుకుంటే మరిన్ని హక్కులను పొందవచ్చని కాబట్టి మే డే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మనమందరం కలిసి ప్రజల్లో చైతన్యాన్ని నింపి వచ్చే ఎన్నికల్లో కమ్యూనిస్టులను ఘనమైన సంఖ్యలో అసెంబ్లీకి పంపించాలని కోరారు.ఈ కార్యక్రమాలకు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్, సిపిఐ సహాయ కార్యదర్శి నరసింహ రెడ్డి, దుర్గయ్య, కోశాధికారి సదానంద్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ప్రవీణ్, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు హైమావతి, మాజీ కౌన్సిలర్ నరసయ్య, ఏఐటీయూసీ,సిపిఐ నాయకులు సాయిలు యూసుఫ్ కే వెంకటేష్ చంద్రయ్య బాల్రాజ్ ఎం సహదేవరెడ్డి సి వెంకటేష్ రాములు కృష్ణ శ్రీ నర్సయ్య స్వామి యాదగిరి ఇమామ్ విజయ్ యాకూబ్ యాదయ్య కుమార్ రాజు చందర్ సామిల్ రవి రాములు ఆశయ్య సుంకిరెడ్డి మహేష్ బోనాల కనకయ్య భీమేష్ శ్రీనివాస్ డానియల్ ఖయ్యూం రాజేష్ కమలమ్మ జంబు కార్తీక్ స్వామి భిక్షపతి మల్లేష్ తోపాటు ప్రజానాట్యమండలి అధ్యక్షులు భాస్కరాచారి కృష్ణ పాల్గొని విప్లవ గేయాలను ఆలపించడం జరిగింది ఈ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ కుల గణన తీర్మానమే కేంద్రానికి ప్రేరణ

**పటాన్ చెరు(క్రైమ్ మిర్రర్):** దేశవ్యాప్తంగా జనగణనలో భాగంగా కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ విజయమేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పేర్కొన్నారు. బీసీ వర్గాల హక్కుల కోసం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పోరాటానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రూపం కల్పించారని కొనియాడారు. జుబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో గురువారం జరిగిన సమావేశంలో నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ..."తెలంగాణ కులగణన నిర్ణయం దేశానికి ఆదర్శంగా మారింది. ఇది దేశవ్యాప్తంగా కులగణనకు మార్గదర్శకంగా నిలిచింది" అని పేర్కొన్నారు. కులగణనకు రాహుల్ గాంధీ ఆవిష్కృత దారిలో రేవంత్ అడుగులు అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలన్న దృక్పథంతో రాహుల్ గాంధీ బీసీల గణన కోసం గళమెత్తారన్నారు. దేశాన్ని ఒక సమానతా సమాజంగా తీర్చిదిద్దాలంటే ప్రతి వర్గానికి తగిన గుర్తింపు అవసరమని, అందుకే బీసీ గణన అవసరమైందని స్పష్టం చేశారు. రాహుల్ ఆలోచనలను తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి అమలుచేయడమే కాకుండా అసెంబ్లీలో తీర్మానంగా తీర్చిదిద్దిన విధానాన్ని దేశం మెచ్చుకుంటోందన్నారు. తెలంగాణ దిశానిర్దేశం కేంద్రానికి స్పష్టత తెలంగాణ పద్ధతిలో చేపట్టిన కులగణన దేశానికి దిక్సూచిగా మారిందని, అదే దారిలో కేంద్ర ప్రభుత్వం కూలగణన ప్రకటన చేయడం అభినందనీయమని నీలం మధు తెలిపారు. బీసీ వర్గాలకు ఇది న్యాయం కలిగించేందుకు పెద్ద అడుగుగా అభివర్ణించారు. తెలంగాణలోని విధానాన్నే దేశవ్యాప్తంగా అనుసరించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

**బీసీల కోసం చారిత్రాత్మక నిర్ణయాలు**

బీసీ గణనతో పాటు బీసీ రిజర్వేషన్ ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడం ద్వారా చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి కి బీసీ వర్గాలు ఎప్పటికీ రుణపడి ఉంటాయని పేర్కొన్నారు. బీసీ వర్గాల అవసరాలు, అభివృద్ధి అవసరాలు గుర్తించిన నాయకుడిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలుస్తున్నారని ప్రశంసించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలూ తెలంగాణ తరహా పాలనను అనుసరించాల్సిన అవసరం ఉందని నీలం మధు అభిప్రాయపడ్డారు.



## హామీలు అమలుకావాయే......రజకుల బతుకులు మారవాయే....? గోపి రజక



**కల్వకుర్తి, మే 01(క్రైమ్ మిర్రర్):** భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సం.లు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సం.లు కావస్తున్నా రజకుల బతుకుల్లో ఎలాంటి మార్పు లేదని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ఆవేదన వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి ప్రభుత్వ అతిథి గృహంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాజుల ఆంజనేయులు అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరై మాట్లాడుతూ 141 మున్సిపాలిటీలలో అధునాతన ధోభీఘాట్లు ఏర్పాట్లకు 2 కోట్లు కేటాయింపు , 102 జీవో ప్రభుత్వ రంగ సంస్థల్లో ధోభీ కాంట్రాక్ట్ ధోభీలకే , మేడిపల్లి రజక ఆత్మగౌరవ భవన నిర్మాణం , ఉచిత విద్యుత్ పెండింగ్ బిల్లులు , రాజకీయ పార్టీలు ఎస్సీ జాబితాలో చేర్చుతామని ఇలా ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం చాలా బాధాకరమని వారన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాజుల ఆంజనేయులు మాట్లాడుతూ రజకులను కేవలం రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయి కాని వారి ఆర్థిక రాజకీయ సామాజిక అభివృద్ధికి కృషి చేయకపోవడం చాలా బాధాకరమని వాపోయారు. కేటాయించిన బడ్జెట్ ను లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా కాలయాపన చేయడం వృత్తిదారులు అయోమయానికి గురవుతున్నారని వారన్నారు. ప్రభుత్వాలు రజకుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుణ సురేష్, మండల అధ్యక్షులు కొత్త మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే ఉత్సాహాలు

**గుండాల క్రైమ్ మిర్రర్ :యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని వివిధ గ్రామాలలో మేడే కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు మండలంలోని సుద్దాల సీతారాంపురం గ్రామాలలో అమాలి కార్మికుల సంఘం అధ్యక్షులు దాయ ఉప్పలయ్య సుద్దాల తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షులు తోటకూరి అబ్బా సాయిలు జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వము కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలని సరైన న్యాయం చేయాలని ప్రభుత్వాలు వారి యొక్క కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు అమలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మబ్బు నరేష్ యామ గాని గోపాల్ బత్తిని మహేష్ గౌడ్ యామగాని గోపాల్ గడ్డమీది చిన్న సోమయ్య వనం బక్కయ్య మలిపెద్ది వెంకటరెడ్డి బిరుదు సత్యనారాయణ జోగు శ్రీశైలం వాచర్ల నరసింహ మిరియాల బీరప్ప గూడ పృథ్వీ యామగాన్ని చందు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ కార్మికుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు

**బొంతపల్లి పారిశ్రామిక వాడలో కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా డిమాండ్లు**

**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి -** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి పారిశ్రామిక వాడలో మే డే వేడుకలు తెలంగాణ కార్మికుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు వడ్డే ఎల్లయ్య నేతృత్వం వహించగా, కార్మిక నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్మికుల సంఘ జెండా ఆవిష్కరణతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమంపై పలువురు నేతలు ప్రసంగించారు. ఈ సందర్భంగా వడ్డే ఎల్లయ్య మాట్లాడుతూ %-% "రాష్ట్రవ్యాప్తంగా అన్ని రంగాల్లో పని చేస్తున్న కార్మికులకు పారిశ్రామిక యజమానులు అన్ని అవసరమైన వసతులు కల్పించాలి. కార్మికుల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలి. అలాగే ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేయాలి," అని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస గౌరవ వేతనాలు లభించకపోవడం, సరైన భద్రత లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రజా



శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికులకు సమాజం మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక ప్రతినిధులు ప్రసాద్, కృష్ణ, విష్ణు, దాసు, శేఖర్, కొండయ్య, మైసయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు చక్రపాణి, వడ్డే గోపాల్, కమ్మర్ రాజు, సప్పటి మల్లేష్ వివిధ సంఘం నాయకులు కార్మికులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

**కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు నల్ల చట్టాలను రద్దు చెయ్యాలి**

**ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం విరమించుకోవాలని**

**ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్**

**సంస్థాన్ నారాయణపూర్,మే 01(క్రైమ్ మిర్రర్):** మేడే స్ఫూర్తి తోటి ప్రజా సమస్యలపై పోరాటాలు మరింత ఉధృతం చేయాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్ అని అన్నారు. గురువారం మేడే దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని వివిధ గ్రామాలలో సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేసి మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. నారాయణపుర్ మండల కేంద్రంలోని పల్లె లక్ష్మారెడ్డి స్మారక స్తూపం వద్ద సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ రుద్ర రాములు జెండా ఎగరవేయడం జరిగింది. అనంతరం పల్లె లక్ష్మారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది.మేడే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన కే శ్రీనివాస్ మాట్లాడుతూ 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన పోరాట స్ఫూర్తి తోటి నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు నల్ల చట్టాలను రద్దు చేసే వరకు పోరాటాలు సాగించాలని ఆయన పిలుపునిచ్చారు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి ఒక కోటి ఉద్యోగాలు కల్పిస్తామని వాగ్దానాలు చేయడం జరిగింది. కానీ నేడు ఉద్యోగాలు ఊడదీసి నిరుద్యోగులను యువకులను కార్మికులను బజారున పడేసిందని దేశంలో నిరుద్యోగం పెరిగి యువత చెడు వ్యసనాలకు అలవాటై తమ విలువైన జీవితాలను ఆగం చేసుకుంటున్నారని



ఆయన అన్నారు. ఈ మేడే ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు సుర్వి నరసింహ, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు దుబ్బాక సంజీవ, రైతు సంఘం నాయకులు పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య,పందుల యాదగిరి, పల్లె గోపాల్ రెడ్డి, పల్లె సీతారాం రెడ్డి, పల్లె లక్ష్మారెడ్డి కుమార్తె విమలమ్మ,ఏఐవైఎఫ్ నాయకులు శనగల నరేష్, గడ్డం యాదగిరి, జనగాం శంకరయ్య సింగల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య, భీమనపల్లి గాలయ్య, నల్లవెల్లి ముత్యాలు, మారగోని నాగరాజు, కొత్త శంకర్, తోకల రాంరెడ్డి మన్నే భీమారెడ్డి, గుండు నరసింహ ,మొగుదాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. విప్లవాభివందనాలతో దుబ్బాక భాస్కర్ సిపిఐ మండల కార్యదర్శి

# పదవ తరగతి ఫలితాల్లో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థిని అభినందించిన కలెక్టర్

**భువనగిరి క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా:** ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థిని ఎం అక్షయ 583/600 మార్కులు పొంది జిల్లా మొదటి ర్యాంకు సాధించినందుకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం రోజున కలెక్టరేట్ కార్యాలయం లో శాలువాతో సత్కరించి మెమొంటో అందజేసి అభినందించారు. అనంతరం విజ్ఞాన్ స్కూల్ చైర్మన్



పగిడాల జలందర్ రెడ్డికి, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తిని తీసుకొని ముందుకు వెళుతూ రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించాలని, విద్యార్థులకు,బాధ్యతతో కూడిన క్రమశిక్షణ తో విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.డి. ప్రశాంత్ రెడ్డి,, పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

- కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు నల్ల చట్టాలను రద్దు చెయ్యాలి
- ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం విరమించుకోవాలని
- ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్



**సంస్థాన్ నారాయణపూర్,మే 01(క్రైమ్ మిర్రర్):** మేడే స్ఫూర్తి తోటి ప్రజా సమస్యలపై పోరాటాలు మరింత ఉధృతం చేయాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్ అని అన్నారు. గురువారం మేడే దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని వివిధ గ్రామాలలో సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేసి మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. నారాయణపుర్ మండల కేంద్రంలోని పల్లె లక్ష్మారెడ్డి స్మారక స్తూపం వద్ద సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ రుద్ర రాములు జెండా ఎగరవేయడం జరిగింది. అనంతరం పల్లె లక్ష్మారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది.మేడే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన కే శ్రీనివాస్ మాట్లాడుతూ 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన పోరాట స్ఫూర్తి తోటి నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు నల్ల చట్టాలను రద్దు చేసే వరకు పోరాటాలు సాగించాలని ఆయన పిలుపునిచ్చారు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి ఒక కోటి ఉద్యోగాలు కల్పిస్తామని వాగ్దానాలు చేయడం జరిగింది. కానీ నేడు ఉద్యోగాలు ఊడదీసి నిరుద్యోగులను యువకులను కార్మికులను బజారున పడేసిందని దేశంలో నిరుద్యోగం పెరిగి యువత చెడు వ్యసనాలకు అలవాటై తమ విలువైన జీవితాలను ఆగం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ మేడే ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు సుర్వి నరసింహ, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు దుబ్బాక సంజీవ, రైతు సంఘం నాయకులు పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య,పందుల యాదగిరి, పల్లె గోపాల్ రెడ్డి, పల్లె సీతారాం రెడ్డి, పల్లె లక్ష్మారెడ్డి కుమార్తె విమలమ్మ,ఏఐవైఎఫ్ నాయకులు శనగల నరేష్, గడ్డం యాదగిరి, జనగాం శంకరయ్య సింగల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య, భీమనపల్లి గాలయ్య, నల్లవెల్లి ముత్యాలు, మారగోని నాగరాజు, కొర్ర శంకర్, తోకల రాంరెడ్డి మన్నే భీమారెడ్డి, గుండు నరసింహ ,మొగుదాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. విప్లవాభివందనాలతో దుబ్బాక భాస్కర్ సిపిఐ మండల కార్యదర్శి

# దరఖాస్తుల పరిశీలనను త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

**మద్దూర్, మే 1 :** భూ భారతి పోర్టల్ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన జిల్లా లోని మద్దూరు మండలంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన ను త్వరగా పూర్తి చేసి భూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. భూ భారతి పైలెట్ ప్రాజెక్టు మద్దూరు మండలంలోని గ్రామాలలో నిర్వహించిన సదస్సులలో రైతుల నుంచి స్వీకరించిన సమస్యల దరఖాస్తుల పరిశీలనకు కోస్గి, మద్దూరు మండలాల తహసిల్దార్ల నేతృత్వంలోని రెవెన్యూ అధికారుల బృందం మద్దూరు తహసిల్దార్ కార్యాలయంలో సమస్యల వారీగా చేస్తున్న దరఖాస్తుల పేపర్ వర్క్ తో పాటు సమస్యల పరిష్కారానికి అధికారులు తీసుకుంటున్న చర్యలు ఎంతవరకు వచ్చాయని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మద్దూరు తహసిల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షించారు. సదస్సులలో వచ్చిన విరాసత్, హద్దుల సమస్యలు, అసైన్డ్, పేరు మార్పిడి, అన్నదమ్ముల భాగ పరిష్కారం లాంటి సమస్యలపై వచ్చిన



దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో అధికారుల బృందం కొత్త చట్టం ద్వారా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయంలో కలెక్టర్ సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డిఓ రామచంద్రనాయక్, తహ సిల్దార్ అనిల్ కుమార్, డిటీ వాసు దేవ రావు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన పానుగంటి విజయ్

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** దేశంలో నిర్వహించే జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో బీసీ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానగంటి విజయ్ గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ జూబ్లిహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో కలిసి అభినందనలు తెలియజేశారు.చట్ట పరమైన ఎలాంటి చిక్కులు ఎదురుకాకుండా శాస్త్రీయ పద్ధతిలో దేశంలో కుల గణన పూర్తి చేసిన ఘనత తెలంగాణకు దక్కుతుందని, ఇది దేశానికి రోల్ మాడల్‌గా



ఉంటుందని అన్నారు. తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసిన నేపథ్యంలో కేంద్రం బిసి కులగణ ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెల్పడం సంతోషకరమైన పరిణామం అన్నారు.సామాజిక రిజర్వేషన్ల పై విధించిన 50% పరిమితిని ఎత్తివేసి తెలంగాణలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను పెంచే విధంగా ఒత్తిడి తేవాలని ముఖ్యమంత్రిని కోరారు..

# కార్మికుల ఐక్యతకు నిదర్శనం మే డే : యేల్మేటి అమరేందర్ రెడ్డి




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మే డే సందర్భంగా బాలాపూర్ ఏఆర్సీఐ కార్మికులు నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తేలిపినా కంటెస్టెంట్ ఎమ్మెల్యే టీపీసీసీ కార్యదర్శి యేల్మేటి అమరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు నిస్తూ జరుపుకునే పండుగ కార్మిక దినోత్సవం అని కార్మికుల శ్రమను ప్రతి ఒక్కరు గుర్తించాలని తెలుపుతూ కార్మిక దినోత్సవం అనే మే డే కార్మికుల ఐక్యత పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగేటి మధుసూధన్ రెడ్డి, అచ్చన్న శ్రీనివాస్, సంజీవ, శంకరయ్య, అశోక్, సుధాకర్, యాధగిరి, మల్లేష్, అంజయ్య, సంజీవ్ కుమార్, శంకర్, లక్ష్మయ్య, అరుణ, లలిత, యశోధ, ఉమ, ఎన్ శోభ, ఉమ

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను రాజ్యాంగం పట్ల బీజేపీ పార్టీ చేస్తున్న వివక్షతను వివరించి జై బాపు జైభీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటి డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, పిసిసి మెంబర్ అమరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, నేనవత్ బాలు నాయక్, ఎర్ర జైహింద్, నాయకులు మర్రి హన్మంత్ రెడ్డి, బలింగని జంగయ్య, క్యారగరి శ్రీధర్, సూర్ణగంటి విజయ్, బంగారి అశోక్, బొల్లాపల్లి కుమార్, నరహరి గౌడ్, టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కే శ్రీనివాస్, గొరిగే శ్రీశైలం, నిరుడు శ్రీరాములు, పగడాల ఉమేష్, మనోహర్, భాను, సుధాకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య రక్షణే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ : అమరేందర్ రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజికవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్‌లో పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి అధ్వర్యంలో జరిగిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టిపిసిసి కార్యదర్శి యేల్మేటి అమరేంద్ర రెడ్డి పాల్గొని రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి మేయర్ పారిజాత, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బాలు నాయక్, ఎర్ర జైహింద్, బండారి మనోహర్, పెదభావి సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు జంగయ్య, కారగారి శ్రీధర్, బానుప్రసాద్, వంగేటి మధుసూదన్ రెడ్డి, అచ్చన్నా శ్రీనివాస్, గోరిగే శ్రీశైలం, సుధాకర్, నేరుడు శ్రీరాములు, పగడాల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల అభివృద్ధికి మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ కార్పొరేషన్ తిరుమల హిల్స్ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం రామాలయం దేవాలయంలో ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజి కార్పొరేటర్ మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి, మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ పాల్గొనడం జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ నూతనంగా ప్రమాణం చేసిన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ గతంలో పనిచేసిన వారందరికీ అభినందనలు తెలియజేస్తూ కాలనీ అభివృద్ధి విషయంలో మా వంతు సహకారం ఎప్పుడు మీకు ఉంటుందని కాలనీలో అందరినీ కలుపుకుంటూ అందరి సహకారంతో కాలనీ అభివృద్ధి ముందుండాలని తెలియజేశారు. తిరుమల హిల్స్ కాలనీ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా పాలెం నరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ కవచం రఘు, కోశాధికారిగా గజవాడ కృష్ణ, ఉపాధ్యక్షులు, సత్యనారాయణ ముదిరాజ్, కుమారస్వామి, శ్రీనివాస్, సత్యనారాయణ గౌడ్, నరసింహ, జాయింట్ సెక్రెటరీగా జనార్ధనా చారి, నీలకంఠం, హరీష్, బాలకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ భానుచందర్ విజయ్ యశ్వంత్ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ సురేష్ బాబు ధనరాజ్ కార్తీక్ కపిల్ వెంకటేష్ రమేష్ సాగర్, రఘునాథ్ కార్యవర్గ సభ్యులుగా ప్రమాణం చేయడం జరిగింది.



# శ్రమకు తగ్గ ఫలితం దక్కేవరకు ప్రతి ఒక్కరూ పోరాటాలకు సిద్ధం కావాలి

- కార్మికుల హక్కుల కోసం పోరాడేది ఎర్ర జెండానే
- మునుగోడులో ఘనంగా మేడే వేడుకలు
- రెపరెపలాడిన ఎర్ర జెండాలు
- మండల కేంద్రములో బారి ర్యాలీ





**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలు సిపిఐ,అనుబంధ కార్మిక సంఘాలు ఏఐటీయూసీ,మిల్లు హమాలీ కార్మిక సంఘం,భవన నిర్మాణ కార్మిక సంఘం , మార్కెట్, సెంట్రింగ్, ఆటో,చిరు వ్యాపారాల సంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు..ఈ సందర్భంగా కార్మిక జెండాలు ఎగురవేశారు.. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం, ఏఐవైఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పాటి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ కార్మిక కర్షక హక్కుల సాధన కోసం 139 సంవత్సరాలుగా పోరాడుతున్నది జెండా ఎర్ర జెండా అని గుర్తు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాల రాస్తున్నాయని, లేబర్ కోడ్ పేరుతో కార్మిక చట్టాలను తొలగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేటు సంస్థలు కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. శ్రమకు తగ్గ ఫలితం దక్కేంతవరకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, సురిగి చలపతి, పార్టీ మండల కార్యదర్శి చాపల శ్రీను, మాజీ జడ్పీటీసీ గోసుకొండ లింగయ్య, మండల సహాయ కార్యదర్శులు బండమీది యాదయ్య, మందుల పాండు,ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు దుబ్బ వెంకన్న, బెల్లం శివయ్య, మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాస్, ఎండి జానీ, కురుమర్తి ముత్తయ్య, బొళ్ళు సైదులు, నందిపాటి అశోక్, సత్యనారాయణ, కాసిం, ప్రజా సంఘాల నాయకులు ధాం ఖాసిం, వర్రే ముత్తయ్య, బోయపర్తి యాదయ్య, పందుల చిన్న నరసింహ , బేమనపల్లి స్వామి, గిరి,ప్రేమలత, అండాలు,రేణుక, యట పద్మ, యువజన విద్యార్థి సంఘాలు నాయకులు కట్ట దశరథ, పులకరం ఆంజనేయులు , చాపల విప్లవ్ కుమార్, రమేష్ బొడ్డు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద నగర్ లో ఘనంగా కార్మికుల దినోత్సవం వేడుకలు

- కార్మికులను సన్మానించిన జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, మే 01 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, కార్యదర్శి ఆర్ రామచంద్ర రావు ఆధ్వర్యంలో మే డే కార్మికుల దినోత్సవం గురువారం పారిశుద్ధ కార్మికులు, కాలనీలో వివిధ పనులు చేసే కార్మికులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికురాలు వెంకటమ్మ చే కేక్ కట్ చేయించి మిఠాయిలు కమిటీ సభ్యులకు, కాలనీవాసులకు పంచిపెట్టారు. సందర్భంగా జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు కర్షకులతో మేము ఎల్లప్పుడు కాలనీలో కలిసి మెలిసి పనులు చేయించుకుంటూ ముందుకెళుతున్నాం అని, అలాంటి కార్మికులకు సన్మానం చేయటం మాకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. కార్మికులను ప్రోత్సహించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చంగల్ రెడ్డి, జి ప్రసాద్ మహేష్ రెడ్డి, వెంకటేశ్వరరావు, శ్రీధర్, నాగేందర్ రెడ్డి, సూర్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్, గ్రానైట్ సూర్యనారాయణ మూర్తి, మాధవ్, లక్ష్మీనారాయణ, కార్మికులు రవీందర్ నాయక్, అనసూయమ్మ, శ్రీను, భాస్కర్, సూరి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# దీన దయాల్ నగర్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తా

**రూ. 40 లక్షల నిధులతో రోడ్డుపనులను ప్రారంభించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్, మే 01 (క్రైమ్ మిర్రర్) :** దీన దయాల్ నగర్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరుచి చూపిస్తానని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని దిన్ దయాన్ నగర్ బస్తీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రూ. 40 లక్షల జిహెచ్ఎంసి నిధులతో రోడ్డు పనులను స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలం వచ్చిందంటే డివిజన్ లో మొదటగా మునిగిపోయే ప్రాంతం దీన్ దయా నగర్ బస్తి ఉండేదని, అలాంటి సమస్యను స్థానికులతో చర్చించి అధికారుల సమన్వయంతో నాలుగు ఫీట్లు రోడ్డు హైటు పెంచి గృహాలు మునగకుంట చర్యలు చేపట్టామని అన్నారు. తధనతరం ప్రధాన రోడ్డు వేయడం జరిగిందని, ప్రస్తుతం వీధులలో ఉన్న మూడు నాలుగు ఫీట్ల గల్లీలలో కూడా రోడ్లు పూర్తి చేస్తే దీన దయల్ నగర్ లో మొత్తం మౌలిక వసతులు పూర్తి చేసుకున్న ప్రాంతంగా అవుతుందని, అదేవిధంగా నాల రిటర్నింగ్ వాల్ పనులకు కూడా నిధులు కూడా మంజూరైనందున ఒకసారి నాలా పరివాహక ప్రాంతం వెంబడి ఉన్న ప్రజలతో సమావేశం అయ్యాక నాల రిటర్నింగ్ వాలు పనులు కూడా ప్రారంభిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, కార్యదర్శి ప్రసాద్ మాజీ అధ్యక్షులు, సి సతీష్, కాసుల మహేందర్, మాజీ కార్యదర్శి పోచారం అశోక్ కుమార్, సురేందర్, శివ యాదవ్, లక్ష్మణ్, రాజేశ్, రాజేష్ రెడ్డి ఇంకా బస్తీ వాసులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

- ప్రభుత్వ పథకాల అమలులో కూకట్ పల్లి నియోజకవర్గం ముందంజలో ఉంది
- భవిష్యత్తులో ఏ ఎన్నికలు వచ్చిన దీటుగా ఎదుర్కోవాలి
- కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, మే 01 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బుధవారం మూసాపేట్ రాయల్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నియోజకవర్గ పరిధిలోని ఏ, బి బ్లాక్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షుల ఎంపిక కోసం పిసిసి పిలుపుమేరకు ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయా పోస్టులకు ఆశావహుల నుండి నియోజకవర్గ అబ్జర్వర్ పారిజాత రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిదరఖాస్తులు తీసుకున్నారు. దరఖాస్తుల వడపోత అనంతరం అర్హులైన వారిని పార్టీ పట్ల సీనియార్టీని పరిగణలోకి తీసుకొని నియమించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లోనూ ప్రభుత్వ పథకాల అమలులోను కూకట్ పల్లి నియోజకవర్గం నెంబర్ వన్ గా ఉంటుందని భవిష్యత్తులో ఏ ఎన్నికలు వచ్చినా దీటుగా ఎదుర్కొందామని విజయం సాధిస్తామని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. పిసిసి ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్ మాట్లాడుతూ నాటి నెహ్రూ నుండి నేటి రాహుల్ గాంధీ వరకు పార్టీ కార్యకర్తలకు ప్రజలకు అండగా ఉన్నది కాంగ్రెస్ పార్టీ అన్నారు. జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి అబ్జర్వర్ పారిజాత రెడ్డి జిల్లా మాట్లాడుతూ ప్రభుత్వ%శీ% అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ అభివృద్ధి పట్ల కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు 24 గంటలు అందుబాటులో ఉంటామని ఒక్క ఫోన్ కాల్ ద్వారా ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# దేశంలోనే రాహుల్ గాంధీ గారి విజన్ అమలు కాబోతుంది

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ కు తలొగ్గి కులగణన చేసేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషకరం
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




**కూకట్ పల్లి, మే 01 (క్రైమ్ మిర్రర్)** :జనగణనతో పాటు కులగణన చేయాలనీ కేంద్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, అధికార ప్రతినిధి లింగం యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ 1931 లో బ్రిటిష్ కాలంలో జాతీయ స్థాయిలో కుల గణన జరిగింది. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామనడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు తొలగించడానికి దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం ముందుగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసి దేశానికి దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కల్లో కుల గణన చేపట్టడం తెలంగాణ ప్రభుత్వ విజయం. దేశవ్యాప్తంగా జన గణనతో పాటు కులగణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నాము. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ కు తలొగ్గి కులగణన చేసేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషకరం అని, దేశంలో 90 శాతం ఉన్నపేద వర్గాలకు వనరుల్లో, సంపదలో వాటా దక్కాలన్న రాహుల్ గాంధీ బలమైన డిమాండ్ తో కులగణన చేపట్టి, వారి జనాభాకు తగ్గట్టుగా వాటా పంచాలన్న ఆయన న్యాయమైన డిమాండ్ కు కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. అయితే కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా కుల గణన చేపట్టి, న్యాయపరంగా, రాజ్యాంగబద్ధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు లభించాల్సిన వాటాను అందించాల్సిన అవసరం ఉన్నది. రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఒక రోల్ మోడల్ లాగా భావించి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇప్పటికే కులగణన చేపట్టడం జరిగింది. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చేందుకు అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి పంపించడం జరిగింది. దాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదించాలని డిమాండ్ చేస్తున్నాం. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. 50% రిజర్వేషన్ల పరిమితిని బద్దలు కొట్టే సమయం ఆసన్నమైంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో దక్కాల్సిన వాటా కోసం కుల గణన చేపట్టి రిజర్వేషన్లు పెంచాల్సిన అవశ్యకత ఏర్పడింది అన్నారు. రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకుని అమలు చేయాలి. కుల గణన సొంత గుప్పిట్లో పెట్టుకోకుండా జనాభా ప్రాతిపదికన సంపద పంచాలి అన్నారు. బీసీ కులగణన అంటే చేయలేరని ఎగతాళి గా చూశారు. హైడ్రా కూడా దేశంలో ఆదర్శంగా నిలవబోతుంది అని, మేడే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం గిగ్ కార్మికులకు ఒక ముసాయిదాను తెస్తుంది. దీనితో తెలంగాణ లో 40వేల మంది కార్మికులకు న్యాయం జరుగుతుంది అన్నారు.

# కార్మికుల హక్కులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

- దేశ నిర్మాణంలో కీలక భూమికలైన కార్మికులు, వారి శ్రమను, శక్తిని ప్రతి ఒక్కరం గుర్తించి, గౌరవించాలి
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, మే 01 (క్రైమ్ మిర్రర్) :** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం పారిశుద్ధ కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. కార్మికులను ఆత్మీయంగా పలకరించి వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని పలు నినాదాలు చేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావం ఏ ఒక్క దేశం, సంఘటనకో పరిమితం కాదు, శ్రమ దోపిడీని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికుల్లో స్ఫూర్తిని రగిలిస్తూ వేసిన ముందడుగే ' మేడే ' అని అన్నారు. జిహెచ్ఎంసి కార్మికుల శ్రమ చాల గొప్పదని, ఉదయం లేచి రోడ్లు ఊడవడం లాంటి అనేక పనుల్లో శ్రామికుల శ్రమను గుర్తించాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, వారికి సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత. శ్రమకి తగిన గౌరవం లభించాలి, వృత్తి లక్ష్యాల్లో కార్మికుల పాత్ర ఎనలేనిది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి తగిన ప్రాధాన్యం ఇస్తుందని వారి సమస్యలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్మికులు దేశ నిర్మాణంలో మేలిమి కఠిన శ్రమతో తమ వంతు పాత్రను నిబద్ధతతో పోషిస్తున్నారు. అయితే, ఈ రోజుల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలను తగిన వేతనాలు, భద్రత, న్యాయమైన ఉద్యోగ ప్రమాణాలు ఇవ్వడం మా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుంది. కార్మికుల హక్కులు కాపాడేందుకు ప్రతి స్థాయిలో పోరాడతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు, యూత్ నాయకులు జహంగీర్, సీనియర్ మహిళా నాయకురాళ్లు స్వరూప గౌడ్, బండి సుధ, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్, పవన్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్త కోడళ్లకు బాకీ పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే అమలు చేస్తామన్న హామీల్లో భాగంగా కళ్యాణలక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కోసం ఆడబిడ్డలు ఎదురుచూస్తున్నారని, తులం బంగారం హామీని అమలు చేయాలని తెలిపిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. మీర్పేట్ కార్పొరేషన్ లో 83 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తులం బంగారం హామీ ఎప్పుడు మొదలైన కళ్యాణ లక్ష్మి చెక్కులు అందుకున్న ప్రతి ఒక్కరికి తులం బంగారం ఇవ్వాలని, కళ్యాణ లక్ష్మి చెక్కు అందుకున్న ప్రతి మహిళకు ఈ ప్రభుత్వం తులం బంగారం బాకీ ఉందని, ప్రతి మహిళకు ప్రతి నెల 2500 ఇస్తామన్న హామీ ఏమైందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న పథకం ఎంతవరకు వచ్చిందని మీర్పేట్ కార్పొరేషన్ లో ఎంతమంది మహిళలు కోటీశ్వరులు అయ్యారో చెక్ చేస్తామని తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై ఎప్పుడు ప్రశ్నిస్తూనే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ ఎమ్మార్వో, కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్, అర్కల కామేష్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్, అరకల భూపాల్ రెడ్డి, శీను నాయక్, బొక్క రాజేందర్ రెడ్డి, మదారి రమేష్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, పంతంగి మాధవి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ తండ్రి మృతి బాధాకరం

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపూర్, మే 01(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ తండ్రి వలిగొండ గాలయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. వారి మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించి మాజీ సర్పంచ్ అంజమ్మను, గాలయ్య కుటుంబాలకు ప్రగడ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, రాచకొండ రమేష్ బాబు, బల్గూరి శివ, మారగోని శంకర్ గౌడ్, మందు గుల శీను, రేవన పెళ్లి బిక్షం, తదితరులు పాల్గొన్నారు.



# మేడే సందర్భంగా వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం



**అన్నదాన కార్యక్రమం నిర్వహించిన బుక్క సత్యనారాయణ**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా కవి సమ్మేళనం టీఎస్ ఆర్టీసీ బస్సు డిపో దగ్గర వెంకట తులసి టవర్స్ ఖమ్మంలో ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ సభాధ్యక్షులుగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఐద్వా జిల్లా నాయకురాలు పి ఝాన్సీ మే డే విశిష్టత గురించి ఏ దేశ అభివృద్ధికైనా శ్రామికులే పట్టు గొ మలు, ఆర్థిక రంగానికి వెన్నుముక లాంటివారు. నేడు అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం కార్మిక సోదర సోదరీమణులందరికీ మేడే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మేడే విశిష్టత గురించి సవివరంగా సభలో తెలిపారు. ఈ సభలో ప్రముఖ రచయిత కవి ప్రజా సేవకుడు కే దేవేంద్రకి నంది బీమ్ పురస్కారాలు పొందినందుకు ఈ సభలో వారిని ఘనంగా సత్కరించుకోవడం జరిగినది. వారు నేడు మే డే సందర్భంగా ప్రపంచ కార్మికులారా ఏకంకండి, పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్లు తప్ప అందుకే కార్మికులంతా ఐక్యంగా పోరాడి మన హక్కు లను సాధించుకోవాలని సభలో మేడే విశిష్టత గురించి వివరంగా చెప్పారు. మేడే దినోత్సవం మేడే ప్రతి సంవత్సరం మే 1వ తేదీన జరుపుకునే స్మారక దినం ప్రజా సెలవు దినం చాలా దేశాల్లో మే దినం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం లేదా కార్మిక దినోత్సవంతో ఏకీభవిస్తాయి. ఇవి అన్నీ కూడా కార్మికుల పోరాటం కార్మికుల ఐక్యతను గుర్తిస్తాయి. మే డే ఒక చారిత్రాత్మక రోజులుగా మారుస్తారు. మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగో లో ఉన్న కొంత మంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో ఉండే కార్మిక వర్గానికి కాకుండా ప్రపంచానికి అంతటికి కొత్త వెలుగును అందించారు. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేము మనుషులమే మా శక్తికి కూడా పరిమితులు ఉంటాయి. ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి 8 గంటల పని దినం కోసం పోరాడటం చివరకు ప్రాణాలు సైతం తృణప్రాయంగా తృణించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని ఎనిమిది గంటలు విశ్రాంతి ఇంకా ఎనిమిది గంటలు రీ క్రియేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారని వికాస వేదిక సాహిత్య సంస్థ గౌరవ అధ్యక్షులు బుక్క సత్యనారాయణ ఈ సభలో వివరంగా చెప్పారు.

**సభాధ్యక్షుడు లెనిన్ శ్రీనివాస్**

పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంతవరకు శ్రమ దోపిడీ ఎక్కువ పని చేయు ఎంచుకోవడం సర్వసాధారణం. ప్రపంచీకరణ సామ్రాజ్యవాదం పెట్టుబడిదారులు బహుళ జాతి కంపెనీలు మొదలైన పీడిత వర్గాలు శ్రామిక దోపిడీకి కార్మిక చట్టాల ఉల్లంఘనకు సంఘటితమవుతున్న ఈ తరుణంలోనే ప్రపంచ కార్మిక వర్గం ఆ శక్తులను ప్రతిఘటించాలని కృత ఉత్సాహంతో పోరాడాలి. అందుకు కార్మిక శ్రేణులు ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వికాస వేదిక సాహిత్య సంస్థ ప్రధాన కార్యదర్శి లేనని శ్రీనివాస్ చెప్పారు. ఈ సభలో ప్రధాన వక్తలుగా ప్రముఖ కవి రచయిత ఎనగందుల దేవయ్య మహబూబాబాద్ జిల్లా వికాస వేదిక సాహిత్య సంస్థ అధ్యక్షులు కొంపెల్లి రామయ్య అష్టావధాన పండితుడు రామడుగు నరసింహాచార్యులు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఆంగోత్ జయ వాసు ఉపాధ్యక్షులు యనమనగండ్ల రాజేందర్ వారి సతీమణి సీనియర్ కవి రచయిత హలవత్ శీతల నాయక్ ములక సురేష్ ములకలపల్లి సంగమేశ్వర రావు కొత్తపల్లి కృష్ణారావు గరిడేపల్లి శోభనాద్రి నల్ల కృష్ణమూర్తి మందుల వీరభద్రం చిలకాబత్తిని వీరబాబు కొత్త శంకర్ రెడ్డి గోవింద తదితరులు పాల్గొనగా ఈ సభలో వికాస వేదిక గౌరవాధ్యక్షులు బుక్క సత్యనారాయణ జన్మదిన ఈరోజే కావటం విశేషం వీరి జన్మదినం ఘనంగా పూలమాలలతో సాలు పూలతో వెంకట తులసి టవర్స్ లో ఉన్న వారందరూ మహిళలు పురుషులు అందరూ హాజరై వారిని జన్మదినం సందర్భంగా ఘనంగా సత్కరించారు. అధ్యక్షులు శివరామకృష్ణ పుట్టినరోజును జన్మ దినం జయంతి అది కూడా అంటారు. ఒక సంవత్సరం పూర్తయి తర్వాత సంవత్సరంలో అడుగుపెట్టే సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ఈ ఉత్సవాన్ని జరుపుకోనైనది. సత్యనారాయణ కవిగా రచయితగా సామాజిక సేవకులుగా అపార్ట్మెంట్లో ఉండడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.

**వీరికి ఇటీవలనే నంది పురస్కారం పొందినారు.**

ఈ పురస్కారం పొందినందుకు కూడా మేము వారిని ఎంతో ఆదరాభిమానాలతో వెంకటతులు సీట్ అవర్స్ లో ఉన్న ప్రతి కుటుంబ సభ్యులందరూ హాజరై వారిని ఈ సందర్భంగా సత్కరించుకున్నారు. వీరి పుట్టినరోజు సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ హ్యాపీ బర్త్ అనే అక్షరాలతో ఉన్న కొవ్వొత్తులను వెలిగించడం ఒక గొప్ప విశిష్టత కలిగి యున్నది. తదుపరి అన్నం ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో బుక్క సత్యనారాయణ జన్మదినం సందర్భంగా అనాథలకు 200 మందికి అన్నదానం చేశారు. అన్నదానం అనేది అన్ని దానాలలో గొప్పది. ఇది ఒక పవిత్రమైన పని దీని ద్వారా మనం మోక్షం పొందవచ్చు. ఆహారం లేకపోతే జీవితమే లేదు, అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటాం. ఆహారం లేకపోతే ఏ ప్రాణి జీవించలేదు భూదానం, గో దానం, అర్థదానం, ఇవి అన్నీ కూడా దానధర్మాలు కోవకే పెద్దుతాయని సత్యనారాయణ తెలిపారు. భారతదేశంలో అన్నదానం చాలా ప్రాముఖ్యత కలిగి ఉన్నది. ఈ అన్నదాన కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు, ఫౌండర్, అన్నం శ్రీనివాసరావు, ప్రముఖ కవులు, రచయితలు, వెంకట తులసి టవర్స్ కుటుంబ సభ్యులు, సత్యనారాయణ వారి దంపతులు కుటుంబ సభ్యులు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీజేపీ ఒక్కటే అణగారిన వర్గాలకు అండగా ఉంటుందని మరోసారి నిరూపించుకున్నది.

జనగణన తో పాటు కులగణన చేయుటకు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం హర్షణీయం.

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్.



**సంస్థాన్ నారాయణపూర్, మే 01(క్రైమ్ మిర్రర్):** స్వతంత్ర భారతదేశంలో 48 ఏళ్లు ఈ దేశాన్ని పాలించిన పార్టీ కాంగ్రెస్. వారు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు బీసీల జనగణన చేపట్టలేదు. అణగారిన వర్గాలకు ఛాంపియన్ అని చెప్పి బీసీ, ఎస్సీ, ఎస్టీల ఓట్లు కొల్లగొట్టారు. అధికారంలో ఉన్నప్పుడు చేయకుండా ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత మొసలికన్నీరు కారుస్తున్నారు. బీజేపీ 2014 లో ఒక ఓబీసీ బిడ్డను ప్రధానమంత్రిని చేసింది. కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబీసీలను,12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 5 మంది మైనారిటీలకు స్థానం కల్పించారు. 60 శాతం మంది ఓబీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించి గౌరవం ఇచ్చారు. 2014 లో ఒక దళిత బిడ్డను ,2021 లో ఆదివాసి అడవి బిడ్డను రాష్ట్రపతులను చేసిన ఘనత కూడా భారతీయ జనతా పార్టీకి దక్కుతుంది. మొసలికన్నీరు కార్చే కాంగ్రెస్ కి చెంపపెట్టు లాగా దేశంలో కులగణన చేపట్టనుంది. ఓబీసీలకు గొప్ప గుర్తింపు హర్షణీయం. రాజకీయ సామాజిక విద్య ఉద్యోగాల పరంగా ఓబీసీలకు అవకాశాలు మరింత పెరుగుతాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము.మోదీ కి మంత్రులకు కృతజ్ఞతలు.బీజేపీ ఒక్కటే అణగారిన వర్గాలకు అండగా ఉంటుందని నిరూపించింది అని ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ అన్నారు.

# మాజీ పీసీసీ అధ్యక్షులు నాయకులు వి.హన్మంత రావుకి మే డే శుభాకాంక్షలు తెలిసిన

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్



**స%శీ%స్థాన్ నారాయణపూర్, మే 01(క్రైమ్ మిర్రర్):** ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా హైదారాబాద్ గాంధీ భవన్ లో ఐఎన్టియూసి ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పీసీసీ అధ్యక్షులు,మాజీ పార్లమెంటు సభ్యుడు కాంగ్రెస్ సీనియర్ నేత వి.హన్మంతరావు నీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి మేడే శుభాకాంక్షలు తెలియచేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చెమట చుక్కలను రాల్చి జీవనం సాగిస్తూ, పరోక్షంగా సమాజాభివృద్ధిలో భాగస్వాములౌతున్న ప్రతి ఒక్క కష్టజీవికి మే డే శుభాకాంక్షలు తెలిపారు. తరతరాలుగా కష్టజీవి శ్రమతోనే ఈ ప్రపంచంలో సంపద సృష్టి జరుగుతున్నదని, మహోన్నతమైన విశ్వమానవ సౌధానికి శ్రమజీవుల త్యాగాలే పునాది రాళ్లని కైసర్ తెలిపారు. కార్మిక కర్షక సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డి హయాంలో కార్మికుల అభివృద్ధికి దోహద పడుతుంది అని అన్నారు..ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు కరంటోతు ప్రజ్ఞా నాయక్,జిల్లా కార్యదర్శి రాచకొండ లింగస్వామి,మునుగోడు నియోజకవర్గ ఐఎన్టియూసి అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండా పోరాటాలతో పేద ప్రజల హక్కులను సాధించుచకోవాలి: హనుమంతరావు




**కోదాడ మే 01 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: ఎర్రజెండా పోరాటాలతోనే పేద ప్రజల హక్కులను సాధించుకోవచ్చని సిపిఐ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు రాష్ట్ర రైతు సంఘం నాయకులు బొల్లు ప్రసాద్, హమాలీ యూనియన్ ప్రాంతీయ కార్యదర్శి పోతురాజు సత్యనారాయణ లు అన్నారు గురువారం కమ్యూనిస్టు పార్టీ తమ్మర శాఖ ఆధ్వర్యంలో 139 వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు తమ్మర బండ పాలెం బొడ్రాయి వద్ద ఉన్న కమ్యూనిస్టు పార్టీ జెండాను సీనియర్ నాయకులు కమతం పుల్లయ్య ఆవిష్కరించారు అనంతరం నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల హక్కుల కోసం ఎర్రజెండా నాయకత్వంలో పోరాటాలు చేసి వారి హక్కులు సాధించుకునేందుకు ప్రతి ఒక్కరు చేయాలని వారు తెలిపారు చికాగో నగరంలో చెందిన రక్తంతో తడిసిన జెండా ఎర్రజెండాయని గుర్తు చేశారు అమరవీరులకు జోహార్లు అర్పించారు భూమి స్వాతంత్రం ప్రజాస్వామ్యం కోసం కొనసాగుతున్న పోరాటాలకు కార్మిక వర్గం నాయకత్వం వహించాలని, ప్రపంచ కార్మిక వర్గం తమ ఉమ్మడి లక్ష్య సాధన కోసం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. తమ్మర గ్రామ కార్యదర్శి మాతంగి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాతంగి గాంధీ, నాయకులు కొండా కోటేశ్వరరావు ని డిగొండ రామకృష్ణ మాతంగి ప్రభాకర్ రావు, బత్తినేని శ్రీనివాసరావు, రాయపూడి కాటమరాజు, కొండా జాలయ్య,సుందరయ్య, రాంబాబు,నిడిగొండ శ్రీను,, లక్ష్మీనర్స్,గోపయ్య,బొడా నాగులు శ్రీను,

# ప్రాచీన శివాలయం అవరణలో సాధు వెంకన్న కి సన్మానం

అక్షర ఆధ్యాత్మిక సేవ పురస్కారం పొందిన సాధు వెంకన్న



**సంస్థాన్ నారాయణపూర్,మే 01(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన సాధు వెంకన్న అక్షర ఆధ్యాత్మిక సేవ పురస్కారం పొందిన సందర్భంగా ప్రాచీన శివాలయం ఆధ్వర్యంలో ఘనంగా ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక సేవ చేసుకుంటూ ఆత్మీయ ఆనందం సమాజంతోనే ముడిపడి ఉన్నదని గమనించి అక్షర కళాభారతి సాహిత్య సంస్కృతిక సంస్థకు నాకు అవార్డుకు సహకరించిన ప్రతి ఒక్కరికి సన్మానించిన శివాలయం కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాచీన శివాలయ చైర్మన్ పాలకూర్ల సతీష్, గౌరవాధ్యక్షులు పాలకూర్ల యాదయ్య, వీరమల్ల కేశవులు, పాలకూర్ల గిరి, దూసరి శ్రీను, ఇడుకుల్ల సురక్షితం, పట్నం రాములు, సూర రాజయ్య, సోమనబోయిన కృష్ణ కుమార్, జనార్ధన్,గూడూరు ఇంద్రసేనారెడ్డి,గొల్లురి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరానీ సద్వినియోగం చేసుకోవాలి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల పరిధిలోని వెలమకన్నెలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వాలీబాల్ వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభించారు. మే 1 నుండి జూన్ 6 వరకు జిల్లా యువజన క్రీడా ప్రాధికారిక సంస్థ నల్లగొండ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు.వేసవి శిక్షణ శిబిరానీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చాపల మారయ్య, గట్టుప్పల మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రమేష్ , మండల అధ్యక్షులు రావుల ఎల్లప్ప, సీనియర్ క్రీడాకారులు భీమనపల్లి పవన్ ,శివమణి ,నవీన్ ,మనోజ్ ,సాయి, రామకృష్ణ పాల్గొన్నారు..

